epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 01 | సంచిక : 67 | మంగళవారం | 09.07.2024



### జనగామ పుర వీధుల్లో

# జగన్నాథుడు

- వైభవంగా రథయాత్ర
- తరలి వచ్చిన భక్తజనం

**జనగామ, మన చౌరాస్తా :** 'జై కృష్ణ.. జై జై కృష్ణ.. జై జగన్నాథ.. జై జై జగన్నాథ..' అనే నామస్మరణతో జనగామ పుర వీధులు మార్మోగాయి. కృష్ణచైతన్య సంఘం ఇస్కాన్, జనగామ గీతాశ్రమం విభాగం ఆధ్వర్యంలో జనగామలో సోమవారం జగన్నాథస్వామి వారి రథయాత్ర వైభవంగా నిర్వహించారు. నేత్రపర్వంగా సాగిన ఈ రథయాత్రలో జనగామతో పాటు చుట్టు పక్కల ప్రాంతల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. శ్రీకృష్ణుడు, బలరాముడు, సుభద్ర విగ్రహాలతో ఉన్న రథాన్ని జనగామ బస్టాండ్ నుంచి నెహ్రూ పార్క్ గణేష్ గుడి మీదగా రైల్వే స్టేషన్ వరకు కోలాటాలు, భక్తి పాటలతో ఊరేగించారు. యాత్ర ముగిసిన అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆరుట్ల దశమంతరెడ్డి, కృష్ణమాచార్య సిద్ధాంతి, ధనుంజయ పండిత్ దాస్, శ్రీసనాతంన్ దాస్, సునీల్ ప్రభు, కౌన్సిలర్ హరిశ్చంద్రగుప్తా, చుంచు శ్రీకాంత్, బైరు వెంకన్న, సోమిరెడ్డి, విజయ్ కుమార్, హరే రామ హరే కృష్ణ భక్తబృందం పాల్గొన్నారు.





## దరఖాస్తులు సత్వరం పరిష్కరించాలి

2

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా



## 'రణధీర'లో నా జీవితాన్ని ఆవిష్కరించారు

3

- పుస్తకావిష్కరణలో మంత్రి సీతక్క



## ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తా

3

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం